## కొత్తపల్లి పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు



గవర్నర్ చేతుల మీదగా అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు

**చౌడపూర్ జనవరి25,ప్రభాతవార్త :** 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని కొత్తపల్లి పాఠశాలకు రాష్ట్రస్థాయి ద్వితీయ అవార్డును గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా అందుకున్నారు. ఓటర్ల అవగాహన కోసం నిర్వహిం చిన లఘు చిత్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి విద్యార్థులు రూపొందించి, ప్రతిభ చాటినందుకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిగా ఎంపికైంది. జెఎన్‌టీయుహెచ్ ఆడిటోరియంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పార్థసా రథి, రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజు, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, కలెక్టర్‌లు శశాంక్, గౌతమి పోత్రు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సురేష్, పాఠశాల విద్యార్థులను గవర్నర్ అభినందించారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## గణతంత్ర వేడుకలకు సర్వంసిద్ధం



మేడ్చల్ కలెక్టరేట్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు జరిగిన దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ వద్ద శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించటానికి జిల్లా అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 9గంటలకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద గణతంత్ర దినో త్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఉదయం 8.50 గంటలకు సైబరాబాద్ సిపి విచ్చేయనున్నారు. ఆ వెంటనే 8.55 గంటలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ కలెక్టరేట్‌కు చేరుకోనున్నారు. 9గంటలకు జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్క రించనున్నారు. ఆ తరువాత పోలీసుల నుంచి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించనున్నారు. 9.10గం టలకు జిల్లా కలెక్టర్ సందేశం ఇవ్వనున్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రధానోత్సవంఉంటుందని డిఆర్ఓ హరిప్రియ పేర్కొన్నారు.



ఓటరు దినోత్సవం సందర్భంగ విచ్చేసిన గవర్నర్ తమిళిసైకి స్వాగతం పలికి పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్, తదితరులు

## గవర్నర్‌కు స్వాగతం పలికిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలోని జెఎన్‌టియుకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌కు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఘనంగ స్వాగతం పలికారు. గురువారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలోని జెఎన్‌టియులో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఓటు హక్కు ఆయుధం లాంటిదని ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కీలకమని గవర్నర్ సూచించారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ పాల్గొని ఓటు అనేది ప్రజల చేతుల్లో ఆయుధం లాంటిందని అన్నారు. ఓటింగ్ పోలింగ్ రోజును సెలవు దినంగ భావించకుండ తమ భవిషత్‌ను నిర్ణయించే రోజుగా భావించాలని ఓటును వినియోగించుకోవాలని గవర్నర్ తమిళిసై సూచించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జతీయ గీతాలాపన చేశారు. దీనిలో అడిషనల్ సిఇఓ లోకేష్‌కుమార్, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత.. మనందరి బాధ్యత

### శంషాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి



ఆర్టీసీ డిపోలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

**షాద్‌నగర్, జనవరి 25, (ప్రభాతవార్త) :** రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు బాధ్యతతో డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలని శంషాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో మేనేజర్ ఉషాఆధ్వర్యంలో డిపో సిబ్బందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంషాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా మైనర్ల వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు చూడాలని ఆయన గుర్తు చేశారు. ఒక ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతారని, వారికోసం వాహనదారులు ట్రాఫిక్ నిబంధలను పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మేట్ ధరించాలని, అదేవిధంగా కారు నడిపే వారు సీటు బెల్టు పెట్టుకోని జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది జితేందర్‌రెడ్డి, నర్సింహ్మాగౌడ్, మస్తాన్ వలీ, శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్, శ్రీరాములు, ఆర్టీసీ డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు,కబ్జాలపై సమీక్ష

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త** తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో అక్రమ నిర్మాణాలను, కబ్జాలను అరికట్టటానికి టిఎస్ బిపాస్ సంబంధిత అధికారులతో తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైతురామ్ సమీక్షించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో టిఎస్‌బిపాస్ సంబంధిత అధికారులు, టీమ్‌ల సభ్యులతో కమిషనర్ సమీక్షించారు. టిఎస్‌బిపాస్ జిల్లా టాస్క్‌ఫోర్సు టీమ్, సభ్యులు, (డిమాలిషన్ స్క్వాడ్ బృందం) మున్సిపల్ పరిధిలో వెలసిన అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు చట్టపరమైన చర్యలు తీసుకునుటకు సంబంధిత అధికా రులతో సమావేశం ఏర్పాటు జరిగిందని కమిషనర్ జైతురామ్ పేర్కొన్నారు. తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ భూములలో అక్రమణలు జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, పోలీసు అధికారులు, అగ్నిమాపకశాఖ అధికారులు, ఆర్అండ్‌బి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




సమీక్షసమావేశంలో కమిషనర్ జైతురామ్‌నాయక్, పాల్గొన్న అధికారులు

# ఆర్టీసీలో ప్రత్యేక ఉద్యోగులు !

## తాండూరు డిపోలో ఆ ముగ్గురిదే హవా!!

## కార్మికుల మధ్య చిచ్చుపెట్టిన అధికారులు

## సంక్షేమం మరిచిన వెల్ఫేర్ సభ్యులు

## డ్యూటీ చేయకున్నా హాజరు నమోదు

## పోస్టల్ బ్యాలెట్ ఓట్ల దుర్వినియోగంపై ఈసీకి ఫిర్యాదు

## మేనేజింగ్ డైరెక్టర్‌కూ లేఖ రాసిన కార్మికులు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులలో కొంతమంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కార్మికుల సంక్షేమం పేరిట కొంతమందికి బాధ్యతలు ఇచ్చి వారిని గాలికి తిప్పుతున్నారు. సంస్థలో యూనియన్లు లేకపోవడంతో ఈ అధికారులను ప్రశ్నించలేని పరిస్థితి ఎదురైంది. జిల్లాలో తాండూరు డిపోలో జరుగుతున్న తతంగంపై వర్కర్స్ కమిటీ పేరిట రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌కు ఫిర్యాదు పంపించారు. కానీ ఇప్పటి వరకు ఎంక్వైరీకి ఎవరూ రాకపోవడం విమర్శలకు దారి తీసింది. కార్మికుల పొరపాటుపై ముందూ వెనకా ఆలోచించకుండా బలిపశువుగా మార్చిన అధికారులు వారి అధికార దుర్వినియోగంపై ఎందుకు స్పందించడం లేని వాపోతున్నారు. ఈ-బాక్స్ ద్వారా అక్టోబరు నెలలో పలు అంశాలపై కార్మికులు ఫిర్యాదు చేశారు. అందులో ప్రధానంగా తమ సంక్షేమం కోసం డబ్ల్యూసీ సభ్యులను నియమించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేదని అంటున్నారు. అంతేకాకుండా సహచర కార్మికుల గురించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటూ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిపో అధికారుల మెప్పు కోసం పని చేస్తూ తమను ముప్పు తిప్పలు పెడుతున్నారని వాపోతున్నారు. తాండూరు డిపోలో ప్రధానంగా ముగ్గురు ఉద్యోగులను అధికారులు చేరదీసి డ్యూటీలు సరిగ్గా చేయకున్నా హాజరు నమోదు చేస్తున్నారని పలు ఆధారాలను ఎండీకి పంపించారు. ప్రత్యేక సిబ్బంది విధులు, బాధ్యతలు ఏమిటో ఎవరికీ తెలియడం లేదని, డిపోలో పచార్లు చేస్తూ కార్మికుల గురించి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు. ఈ ముగ్గురు సిబ్బందిలో ఒక వ్యక్తిని తరచూ వివిధ విభాగాలకు మార్చుతున్నట్లు తెలిపారు. ఒకసారి బస్ పాస్ సెక్షన్‌లో దర్శనమిస్తాడని, మరోసారి వెల్ఫేర్ విభాగంలో కనిపిస్తారని, ఒక్కోసారి డిపోలో తిరుగుతూ తమపై నిఘా వేస్తాడని వాపోయారు. సర్వీసులో చాలా జూనియర్ అయినప్పటికీ ఈ ముగ్గురికే ప్రాధాన్యత ఇవ్వడం ఎంత వరకు సమంజసమని అంటున్నారు. ఈ ముగ్గురు డిపో అధికారులలో ఏడీఎస్, కంట్రోలర్స్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌పై కూడా ఆధిపత్యం ఛలాయిస్తున్నారని, కాని వారు ఉన్నతాధికారుల కు చెప్పలేక సతమతమవుతున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. సదరు ప్రత్యేక సిబ్బందిలో ఒకరు గత ఏడాది ఆగష్టు – సెప్టెంబరు మస్టర్ కాలంలో 10 రోజుల పని దినాలలో విధులు హాజరు కాలేనట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ డైరీలో పొందుపరిచిన కాపీని ఎండీకి పంపించారు. అయితే, డిపో హాజరు పట్టికలో మాత్రం విధులకు హాజరైనట్లు నమోదు చేశారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సక్రమంగా విధులు నిర్వహించే కార్మికులకు ఉద్దేశ్యపూర్వకంగా లీవులు, డ్యూఆఫ్‌లు వేయకుండా లాస్‌ఆఫ్ చేశారని వాపోయారు. రాత్రింబవళ్లు కష్టపడుతున్న తమకు మాత్రం న్యాయం చేయడం లేదని అంటున్నారు. వెల్ఫేర్ సభ్యులుగా ఉన్న సదరు ఉద్యోగులు తమ పట్ల ఏనాడూ అనుకూలంగా వ్యవహరించలేదన్నారు. తాండూరు డిపోకు 12 మంది ఏడీలు ప్రమోషన్‌పైన వస్తే ప్రత్యేక సిబ్బందిలో ఒకిరి ఓడీకి డోకా లేదని తెలిపారు. ఈ ముగ్గురు సిబ్బందే కాకుండా మరి కొంతమంది కూడా అధికారులకు లోపాయికారిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

డిపో డ్రైవర్ల కష్టాలు అధికారులకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్రేక్ రోల్ అవుతున్నా డ్రైవర్లు మాట్లాడరాదని, ఏ బస్సు ఎక్కడ ఫెయిల్ అవుతుందో తెలియడం లేదంటున్నారు. ఏదైనా సమస్య ఉంటే లాగ్ షీట్‌లో రాస్తేనే పట్టించుకోవాలని, ఈ డిపోలో మాత్రం లాగ్‌షీట్‌లో రాస్తే నేరంగా పరిగణిస్తున్నారని వాపోయారు. అలా లాగ్‌షీట్‌లో పొందుపరిచిన సిబ్బందిని డిపో స్పేర్‌లో పెడతారని ఆరోపించారు. కిలోమీటర్ కూడా పెంచడం వల్ల తాము కుటుంబానికి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ ఏడీసీ చేయాల్సిన పనులను అదనపు మనిషిని ఏర్పాటు చేసి ఓడీ ఇచ్చారని తెలిపారు. మెరుగైన ఈపీకే సాధించే కండక్టర్లను తీసేసి తమకు అనుకూలంగా ఉన్నవారికి డ్యూటీ ఇస్తున్నారని చెప్పారు. విజిలెన్స్ విచారణ జరిపి కష్టాలు చవిచూస్తున్న తమను కాపాడాలని వారు ప్రాధేయపడుతున్నారు.

ఇలా ఉండగా నవంబరు 30న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ దుర్వినియోగం చేసిన డిపో అదృశ్య శక్తులపై ఈసీకి ఫిర్యాదు చేశారు. తాండూరు డిపోలో పని చేస్తున్న డ్రైవర్ ఈ.శ్రీధర్ ఓటు వేసేందుకు కొడంగల్ నియోజకవర్గంలో ఉన్న తన గ్రామానికి వెళ్లారు. అయితే, అప్పటికే ఆయన ఓటు పోస్టల్ బ్యాలెట్ కింద పొందారని ఓటర్ జాబితాలో రౌండప్ చేశారని పోలింగ్ అధికారులు తెలిపారు. దాంతో నివ్వెరపోయిన శ్రీధర్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తమ పేరిట పోస్టల్ బ్యాలె ట్ పొందిన అనుమానితునిపై ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్య తీసుకోలేదని వాపోయారు. పైగా తాండూరు డిపోలో కొంతమంది సిబ్బంది ద్వారా బీఆర్ ఎస్‌కు అనుకూలంగా ప్రచారం చేయించడమే కాకుండా డబ్బు పంపిణీ కూడా చేసినట్లు ఫిర్యాదులు వచ్చాయి. దానిపై టీజేఎస్ కౌన్సిలర్ సాంబూరు సోమశేఖర్ స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

### విజిలెన్స్ విచారణ జరుగుతోంది

**డిపోమేనేజరు సమతారెడ్డి**

వర్కర్స్ కమిటీ ఇచ్చిన ఫిర్యాదుపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. వాస్తవాలు ఉంటే ఉన్నతాధికారులు చర్య తీసుకుంటారు. కార్మికులను వేధించడం లేదు. డ్యూటీలు సక్రమంగా వేస్తున్నారు. పొరపాటు చేసిన సిబ్బందిపై విచారణ జరిపిన తర్వాతనే చర్యలు తీసుకుంటున్నాం. పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఎలాంటి ఫ్రాడ్ జరుగలేదు. జిల్లాలు మారిపోయినందున సాంకేతికపరమైన లోపాలు తలెత్తి ఉంటాయి. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా అప్పట్లో బస్సులు సకాలంలో నడిపగలిగాం. చాలామంది అధికారులు, సిబ్బంది ఓటింగ్‌కు దూరం కావాల్సి వచ్చింది.



సమావేశంలో మాట్లాడుతున్న రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

# పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలి

### రోల్ అబ్సర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

**వికారాబాద్,జనవరి 25, ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా గుండెకాయ లాంటిదని, డీఎల్‌ఓలు, బీఎల్ఏల సహకారంతో తప్పులు లేని పార దర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాలని రోల్ అబ్జర్వర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఓటరు జాబితా రూపకల్పన పై అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాజకీయ నాయకుల సహకారంతో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారి సహకా రంతో బియల్‌ఓ ల ద్వారా పక్కా ఓటరు జాబితాను రూపొందించాలన్నారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులను సంప్రదించి పేర్లను తొలగించాలని సూచించారు. పక్కా ఓటర్ జాబితా రూపకల్పనకు గాను బీఎల్‌ఓలు, బీఎల్ఏలు తరచుగా సమావేశాలు నిర్వహించుకొని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి బీఎల్‌ఓ తన వద్ద ఫామ్ 6,7,8 అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. బీఓల్‌ఓ వద్ద ఉన్న ఓటర్ జాబితాలో ప్రతి పేజీపై డూప్లికేట్ ఓటర్లు, చనిపోయిన వారు లేనట్లు ప్రతి పేజీపై సంతకం చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత అందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు అవ్వాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించు కొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ సమావేశంలో పాల్గొన్న అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓలతో ఓటర్ జాబితా రూపకల్పనపై ఓటర్ నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పులు, సందేహాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఓటర్ నమోదుతో పాటు ఇతర ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నమోదుతో పాటు తొలగింపులు మార్పులు చేర్పులు సక్రమంగా చేపట్టడం జరుగుతుందని వారు ఆయనకు తెలియజేశారు. జిల్లాలో ఓటరు ప్రక్రియ చాలా బాగుందని అబ్జర్వర్ ప్రశంసించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లా డుతూ, తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి, 8న ప్రకటిం చనున్న సందర్భంగా అవసరమైన మార్పులు చేర్పులు సవరణలు తొలగింపులు అన్నింటిని ఈ నెలాఖరు వరకు సరిచేసి పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందిస్తా మని అన్నారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా వంద శాంతం నమోదు చేయించడం జరుగుతుం దన్నారు. గత శాసనసభ ఎన్నికలలో జిల్లాలోని అన్ని కళాశాలల్లో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి దాదాపు అందరూ యువతీ యువకులకు ఓటరుగా నమోదు చేయ డం జరిగిందని అన్నారు. సమ్మర్ స్పెషల్ రివిజన్ కార్యక్ర మంలో భాగంగా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని మాసాం తం వరకు పరిష్కరించి, రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించి ఎన్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూర్ రిటర్నింగ్ అధికారులు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, విజయకుమారి, శ్రీనివాసరావు లతో పాటు నియోజకవర్గాల ఏఈఆర్ఓ లు, వివిధ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఓ లు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,జనవరి 25, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లి చౌరస్తా నుంచి కలెక్టరేట్ సముదాయం వరకు అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం నేతృత్వంలో కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి ఇతర అధికారులు, విద్యార్థిని విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వయోవృద్ధ ఓటర్లు, యువ ఓటర్ల ను కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ఎన్నికల ప్రక్రియలో భాగంగా యువత పాత్ర ఎంతో ముఖ్యమైందని, ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో భాగస్వా ములు కావాలన్నారు. ఎన్నికల్లో పాల్గొనాలంటే ముందుగా ఓటరుగా నమోదు అయ్యి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటరుగా నమోదు చేసుకోవడం చాలా సులభతరం అయ్యిందని, ఆన్లైన్లో, మీసేవ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదు చేసుకునేందుకు వీలుగా సమ్మర్ రివిజన్ నిర్వహిస్తూ గ్రామాల్లోని ప్రతి బూత్ స్థాయిలో అధికారులను నియమించి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. కులం, మతం, వర్గాలకు అతీతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బాధ్యతతో తమ ఓటును వినియోగించుకోక పోయినట్లయి తే భవిష్యత్ తరాలకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని, దీని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సేవ చేసే, పరిపాలించే అర్హత మేరకు ఓటు వేయాలని ఆయన సూచించారు. సమస్యలు పరిష్కరించే ప్రభుత్వాన్ని నిర్దేశించేది ఓటు మా త్రమే అని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ, అతి పెద్ద ప్రజాస్వామ్యం, లిఖితపూర్వ రాజ్యాంగం మన భారతదేశం అన్నారు. యువత ఓటరు నమోదు చేసుకోవడంతో పాటు ఇంటి చుట్టుపక్కల వారిని, ప్రతి ఒక్కరు పదిమంది చొప్పున ప్రభావితం చేసే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలో భాలకు లో ు కాకుండా మంచి నాయకుని ఎంచుకునే విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. వంద శాతం ఓటు హక్కును వినియోగించుకునేల కృషి చేయాలని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో నిష్పక్షపాతంగా పనిచేయడం జరిగిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే ఒరవడితో పనిచేయలన్నారు. జిల్లా అదనపు కలెక్ట ర్లు రాహుల్‌శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, స్వీప్ నోడల్ అధికారి ఎన్.మల్లేశం, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి




కొడంగల్‌లో ర్యాలీలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**కొడంగల్,జనవరి 25ప్రభాతవార్త** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకొని నిస్వార్థ సైనికుడిగా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ ఓటర్లతో పాటు నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న యువకులను కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీఓ పాండు తదితరులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని సంతబజార్ నుంచి వినాయక్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతు ఓటు మీ భద్రత, మీ బాధ్యత, మీ హక్కు అంటూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రెండు వేలకు పైగా కొత్తగా ఓటర్లు నమోదు కాగా ఈ సారి పార్లమెంట్ ఎన్నికల నాటికి నాలుగు వేలకు పైగా కొత్త ఓటర్లు నమొదైయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎంఈఓ రాంరెడ్డి, రెవెన్యూ అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తూంకుంట మున్సిపాల్టీలో ప్రతిజ్ఞ

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో అధికారుల, సిబ్బంది చేత కమిషనర్ జైతురామ్ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగ ప్రతిజ్ఞ చేయించారు. పురపాలక సంఘ సిబ్బంది, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేసిన అధికారులు, సిబ్బంది

# ఓటు హక్కు వినియోగించుకోవడమే పౌరుల ప్రథమ కర్తవ్యం



ఓటర్ల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రామక్రిష్ణ, కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

### కంటోన్మెంట్‌లో..

**కంటోన్మెంట్,జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజా స్వామ్య దేశంలో ఓటు ప్రజా ఆయుధమని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మారేడ్‌పల్లిలోని కస్తూరా ్బగాంధీ మహిళా డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నమో నవమతదాత సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ మన దేశానికి యువత వెన్నెముఖలా యువత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ, బిజెపి నాయకులు నాగభూషణ్ రెడ్డి, వీరవర్ధన్ గౌడ్, సతీష్‌కుమార్, కొంతం నరేశ్‌కుమార్, ఎన్.సీసీ.కో ఆర్డినేటర్ జయశ్రీలతో పాటు ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ విజయేందర్‌కుమార్

### చిక్కడపల్లిలో..

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు హక్కు వినియోగించుకోవడమే పౌరుల ప్రథమ కర్తవ్యమని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ విజయేందర్‌కుమార్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సదస్సు జరిగింది.ఈ సందర్భంగా విజయేందర్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్లకు క్రమబద్ధమైన అవగాహన, ఎన్నికల ప్రక్రియ భాగస్వామ్యం అవసరమన్నారు. 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటు నమోదు తప్పకుండా చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఓటును రహస్యంగా ఉపయోగించుకుని ఎవరి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు.



ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగాన్ని బిజెవైఎం వీక్షిస్తున్న కూన శ్రీశైలంగౌడ్, చౌదరిగారి

### కుత్బుల్లాపూర్‌లో...

**కుత్బుల్లాపూర్, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రతిఒక్కరూ ఓటుహక్కును ఆయుధంగా వినియోగించి సమర్థనాయకత్వాన్ని ఎన్నుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ బిజెవైఎం ఆధ్వర్యంలో ఐడిపిఎల్ లోని జై కన్వెన్షన్‌లో నిర్వహించిన నమో నౌమదత్తా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగాన్ని మొట్టమెదటిసారిగా ఓటర్లతో కలిసి వర్చువల్‌గా పాల్గొని వీక్షించారు. ఈసందర్భంగా కూన శ్రీశైంగౌడ్ మాట్లాడుతూ ఓటుహక్కును సెలవుదినంగా భావించకుండా బాధ్యతాయుత దినంగా భావించి తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చౌదరిగారి బుచ్చిరెడ్డి,ఒక్కటి దయాకర్, బిజెవైఎం కన్వీనర్ సాయిరాంరెడ్డి, వారాల మహేశ్, జూల సందీప్, డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్, రాజేశ్వరరావు, బిజెవైఎం నాయకులువేణుగౌడ్, ఈశ్వర్‌రెడ్డి, మనీష్, శ్యామ్‌కిరణ్‌రెడ్డి, తేజ, నాగ, అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సులో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు : లలిత



మారేడ్‌పల్లి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల పరిషా ్కర వేధిక

**కంటోన్మెంట్,జనవరి 25 ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారుల సమస ్యల పరిష్కారానికి విద్యుత్ ఫోరం ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఫోరం 2 చైర్‌పర ్సన్ బి.లలిత, సికిం ద్రాబాద్ డివిజనల్ ఇంజనీర్ సుదర్శన్‌లు తెలిపారు. గురువారం మారేడ్‌పల్లిలోని సబ్ స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ వినియోగదా రుల సమస ్యల పరిషా ్కర వేధికలో వారు పాల్గొని వినియోగ దారుల అభిప్రాయాలను సేకరించారు. కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త పాల్గొని గాం ధీ, నగర్, వాల్మీకి నగర్, గణేష్ కాలనీ, పికెట్,లక్ష్మి నగర్,కార్ఖా న, వాసవి కాలనీ పరిసర ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్ ్స ఫార్మర్లు, స్థంబాలు, వంటి విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తేలుకుంట సతీష్ గుప్త ట్రాన్ ్సకో అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిఈ సుదర్శన్, మారేడ్ పల్లి ఏడిఇ విజయ్‌కుమార్,ఏఈలు శ్రీధర్, రాఖేశ్, వినియోగ దారులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఉస్మాన్ బిన్



సమావేశంలో మాట్లాడుతున్న ఉస్మాన్ బిన్

**మెహిదీపట్నం, జనవరి 25, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. గురువారం కార్వాన్ నియోజకవర్గ బూత్‌లెవల్ ఏజెంట్ సమావేశాన్ని కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మాన్ బిన్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలన పోయి ప్రజాపాలన వచ్చినందుకు ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆరు గ్యారంటీ పథకాల కోసం మధ్యవర్తులను, దళారులను నమ్మవద్దని, అధికారులను కలువాలని కోరారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశం..



సమావేశంలో పాల్గొన్న కొలను హన్మంత్‌రెడ్డి

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర ్యంలో గురువారం దుండగల్ మున్సిపాలిటీ, కొంపల్లి మున్సి పాలిటీ, నిజాంపేట్ మున్సిపాలిటీ కార్పోరేషన్ నాయకులు, 8 జిహెచ్‌ఎంసి డివిజన్‌ల నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి ఏజెంట్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే హాజరై రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలను వివరించారు.

## సర్వేజనా ఫౌండేషన్ ఎక్స్‌రే మొబైల్ క్లినిక్‌ను ప్రారంభం



సర్వేజన ఫౌండేషన్ ఎక్స్‌రే మొబైల్ క్లినిక్ ను ప్రారంభిస్తున్న డా.గురవారెడ్డి.భాస్కరరావులు.

**బేగంపేట జనవరి 25,ప్రభాతవార్త**

సామాజిక సేవా భావంతో నిరుపేదలు,మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలను అందించాలనే సదుద్దేశ్యంతో సర్వేజన ఫౌండేషన్ ఛైర్మన్,కిమ్స్ సన్‌షైన్, కిమ్స్ హస్పిటల్ గచ్చిబౌలి మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గురవారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన సర్వేజన ఫౌండేషన్ మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గురువారం బేగంపేట కిమ్స్ సన్‌షైన్ ఆస్పత్రిలో కిమ్స్ హాస్పిటల్స్ ఎండీ డాక్టర్ బి.భాస్కరావు,సర్వేజన ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఏ.వి.గురవారెడ్డి రోటరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎక్స్‌రే వాహనాన్ని ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలు,జీవనాధారం లేని వారిని గుర్తించి ఉచితంగా 68మందికి జాయింట్ రీప్లేస్ మెంట్ శస్త్రచికిత్సలు నిర్వహించారు.రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150(ఇండియా) రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ 7870(యూఎస్ఏ) ద్వారా నిధులు సమకూర్చి మొబైల్ ఎక్స్‌రే వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ వాహనంలో అత్యాధునిక ఎక్స్ రే సాంకేతికతతో కూడిన మొబైల్ క్లినిక్ ను ఏర్పాటు చేసారు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి : కమీషనర్ శ్రీహరి



ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

**కొంపల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హకు ్కను కలిగి ఉండాలని పురపాలక సంఘం కమీషనర్ కె.శ్రీహరి పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని పురపాలక కార్యాలయం నందు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కులగణన చేసి ..బిసి రిజర్వేషన్లు పెంచండి

**-కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**-మంత్రి సీతక్కకు ప్రజా తెలంగాణ వినతి**



సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న ప్రొఫెసర్లు మనోహర్, తిరుమలి, సింహాద్రి, సమ్మయ్య తదితరులు

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కులగణన చేపట్టి ..బిసి రిజర్వేషనున్ల పెంచాలని అలాగే కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాతెలంగాణ ప్రతినిధులు ప్రొఫెసర్ మనోహర్, ప్రొ.తిరుమలి, ప్రొ.సంహాంద్రి, దేవుళ్ల సమ్మయ్యలు మంత్రి సీతక్కను కోరారు. ఈమేరకు గురువారం సెక్రటేరియట్‌లో సీతక్క, బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి బూర వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలన్నారు. అలాగే పంచాయితీరాజ్ వ్యవస్థలో గత ప్రభుత్వం బిసిలకు తగ్గించిన రిజర్వేషన్లు సవరించి 42శాతం పెంచి ఎలక్షన్లు జరపాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్స్ ,పిఎస్‌యులకు తదితర నియామకాల్లో జనాభా దామాషా ప్రకారం బిసి ఎంబిసి డిఎస్టీయులకు నియామకాలు జరపాలన్నారు. అలాగే చాలా కాలంగా బిసిసబ్‌ప్లాన్ కోసం ప్రజా ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో రాబోయే బడ్జెట్‌లో బిసిసబ్‌ప్లాన్ అమలు చేయాలని కోరారు. నిరుద్యోగ యువత పదేళ్లుగా ఉద్యోగ అకశాలు కోల్పోవడంతో వారికి వయస్సు సడలింపు 50ఏళ్లకు పొడిగించాలని అంతేకాకుండా విద్యా ఆరోగ్యరంగాలకు బడ్జెట్‌ను గణనీయంగా పెంచి ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు సతీష్ కొట్టే, సంతోష్‌గౌడ్, బివి మురళీ మనోహర్, బింగి సత్యనారాయణ, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ గ్రౌండ్ లీజు వ్యవహారంలో ఘర్షణ, దాడులు

**-భూయజమానులతో సహా మరో ఇద్దరిపై కేసులు నమోదు**

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ ఠాణా పరిధి జిల్లెలగూడలో ఓ భూమిలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న క్రికెట్ గ్రౌండ్ లీజు వ్యవహారం వివాదంగా మారి రెండు వర్గాల మధ్య దాడులకు దారి తీసింది. భూయజమాని, లీజుదారుల వర్గీయుల మధ్య తీవ్ర స్థాయిలో ఘర ్షణ చెలరేగి భౌతిక దాడుల వరకు వెళ్ళింది. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి రెండు గ్రూపులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పోలీసులు ఎఫ్ఐఆర్ చేసిన ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. చంపాపేట్ సాయిరాంనగర్ కాలనీకి చెందిన అనుముల రాజవర్ధన్‌రెడ్డి (53) జిల్లెలగూడకు చెందిన కొత్తకాపు నర్సింహారెడ్డి, ఆయన కుమారులు శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలతో వారికి సంబంధించిన స్థానిక లలితానగర్‌లోనున్న 9600 చదరపు గజాల భూమిలో క్రికెట్ గ్రౌండ్ కోసం పది సంవత్సరాల కాలపరిమితితో నెలకు రూ.30 వేలు చెల్లించే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నారు. అనంతరం ఆయన తన భాగస్వాములు కె.అనంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి గ్లోబల్ క్రికెట్ అకాడెమీ పేరిట సదరు స్థలంలో దాదాపు రూ.70 లక్షల వ్యయంతో గ్రౌండ్‌ను ప్రారంభించారు. అయితే ఇంకా ఐదు సంవత్సరాల అగ్రిమెంట్ ఉన్నప్పటికీ భూయజమాని కుమారులు నారాయణ, చైతన్య స్కూల్ కోసం ఇవ్వడానికి స్థలాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తుండడంతో లీజు తీసుకున్న రాజవర్ధన్‌రెడ్డి గత సంవత్సరం 2023లో కోర్టును ఆశ్రయించాడు. ఇదిలా ఉండగా బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో భూయజమాని కుమారులు శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలతో పాటు జిల్లెలగూడకు చెందిన అర్కల కామేష్‌రెడ్డి, పి.సురేందర్‌రెడ్డిలు సుమారు 30, 40 మందితో కలిసి దౌర్జన్యంగా జెసిబితో తమ క్రికెట్ అకాడెమీలోకి ప్రవేశించడమే కాకుండా వాచ్‌మన్‌పై దాడి చేసి క్రికెట్ శిక్షణ పొందడానికి ఏర్పాటు చేసిన గ్రౌండ్‌ను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న రాజవర్ధన్‌రెడ్డి రాగా అసభ్య పదజాలంతో దూషిస్తూ డ్రైవర్ గంగరాజుపై చేయిచేసుకొని గాయపరిచారు. అంతేకాకుండా కోచ్‌ను, క్రికెట్ నేర్చుకుంటున్న పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. ఈ నేపథ్యంలో లీజుదారుడు రాజవర్ధన్‌రెడ్డి క్రికెట్ అకాడెమీలో జరిగిన దౌర్జన్యం, దాడుల విషయమై మీర్‌పేట్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. దాడులు, చేసిన ధ్వంసం, క్రికెట్ కిట్‌లను ఎత్తుకెళ్ళడం వల్ల తనకు సుమారు రూ.35 లక్షల నష్టం జరిగిందనీ ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఈ మేరకు నిందతులపై చట్టరీత్యా చర్యలు తీసుకో వాలని ఆయన ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు ఇన్స్‌పెక్టర్ కాశీవిశ్వనాథ్ ఆధ్వ ర్యంలో ఎస్ఐ సుధాకర్ ఎఫ్ఐఆర్ చేసి అదుపులోకి తీసుకున్న కొత్తకాపు శ్రీధ ర్‌రెడ్డి, గిరిధ ర్‌రెడ్డి, కామేష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలను గురువారం రంగారెడ్డి జిల్లా కోర్టులో రిమాండ్ చేశారు.

## రాజ్యాంగ,హక్కులు,విధులపై విద్యార్థినులకు అవగాహన

**బేగంపేట జనవరి 25,ప్రభాతవార్త :**

బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించా రు.ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి యువత రాజ్యాంగం, హక్కులు, విధులపై అవగాహన కల్పించారు.మతం,జాతి,కులం,కమ్యూనిటీ,భాష,ఎలాంటి ప్రేరణలకు గురికాకుండా తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని,ఓటింగ్ ప్రక్రియలో తప్పక పాల్గొనాలని వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 1,2,3,4,5యూనిట్ ఆఫీసర్లు డా,జి.నర్సింహులు డా ఆర్ కె,సరిత, డా.డి.ప్రసన్నడా, ఎం.మధుకర్‌రావువాలెంటీర్లు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు యువత చేతిలోనే : ఠాకూర్ అమర్‌సింగ్

**మెహిదీపట్నం, జనవరి 25, ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బిజెవైయం ఆధ్వర్యంలో నమో నవ్‌మత్‌దాత సమ్మెళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్ అమర్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. కుల,మతాలకు అతీతంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందన్నారు. ఓటు హక్కుద్వార తమ నాయకులను ఎన్నుకొని చట్టసభలకు పంపించాలన్నారు. ఎన్నికల్లో ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, డిజ్వర్‌సింగ్, పడాల అనంతక్రిష్ణ, యోగిరాజ్ సింగ్, లడ్డూ యాదవ్, అంజలి పింకిపటేల్, రాముయాదవ్, మధుసూదన్, చందు, సచిన్, సచిన్ కమలేకర్, కిరణ్‌కుమార్, రక్షిత్ సాగర్, అరుణ్‌కుమార్, సంతోష్, నరేష్, మనోజ్, రాజు, సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 25 ప్రభాతవార్త :**

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి గురువారం జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను మర్యాద పూర్వక ంగా కలిశారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సమస్యలు,పెండింగ్‌లో ఉన్న బిల్లులు,అదే విధంగా అభివృద్ధి పనులపై కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బల్దియా కమిషనర్ రోనాల్డ్ రోస్‌తో చర్చించారు. కార్పొరేటర్లతో కలిసి జిహెచ్‌ఎంసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడి నలభై రోజులు అవుతున్నందున వెంటనే జిహెచ్‌ఎంసి కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలు సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.ఆయనతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు వారు ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలి

**చార్మినార్,జనవరి 25 ప్రభాతవార్త :** పద్దెనిమిది సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతీ పౌరుడు తప్పకుండ తమ పేరును ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా గురువారం దూద్‌బౌలిలోని శాంతి నికేతన్ హైస్కూల్‌లో పదివ తరగతి విద్యార్థులతో కలిసి పులిపాటి రాజేష్ కుమార్ ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్ర తిరగ రాసే బలం కేవలం ఓటుకే ఉందని తెలిపారు.కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్‌వైజర్ గంటి రమేష్,బిఎల్ఓలు మనీష్,మధుల లీల,పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్ణిమ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెవి వివేకానంద

**పేట్ బషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త**

129 సూరారం కాలనీ డివిజన్ షాపూర్‌నగర్ పూర్ణిమ హైస్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్‌ను హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్, కుత్బుల్లాపూర్ టిఆర్‌ఎస్‌ఎంఏ చైర్మన్ డి.జానకి రాములు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కోసం ఎన్ని సౌకర్యాలు అయినా కల్పించడానికి పాఠశాల సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఫీరోజ్, కొంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గంగయ్యనాయక్, కౌన్సిలర్ డబ్బు కిరణ్, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, స్కూల్ కరస్పాండెంట్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో కుల జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ కుల జనగణన జరుపుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన వాగ్దానం ప్రకారం కులాల జనగణనతో పాటు మొత్తం కుల జనగణన జరపాలని బహుజన లెఫ్ట్‌ఫ్రంట్(బిఎల్ఎఫ్) చైర్మన్ నల్లా సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 92శాతం బహుజన ప్రజలకు అన్నిరంగాల్లో సమాన వాటా కల్పించాలంటే కుల జనగణన జరపాలని కోరారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర 6వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం నుంచి ఓంకార్ భవన్ వరకు ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు ఉపేందర్‌రెడ్డి, బిఎల్ఎఫ్-బిఎల్‌పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బిసిపి రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు, బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వనం సుధాకర్, ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్.సిద్దిరాములు, వస్కుల మట్టయ్య, కె.మధు, వి.తుకారాం నాయక్, వి.రాగసుధ, పోతుకంటి కాశీ, నర్రా ప్రతాప్ పాల్గొన్నారు.

## బైకుల దొంగలు అరెస్టు

**బేగంబజార్,జనవరి 25ప్రభాతవార్త:**

ద్విచక్రవాహనాలను దొంగలించుకుంటూ తప్పించుకుంటు తిరుగుతున్న ఓ దొంగను టప్పాచబుత్రా పోలీసులు అదుపులోకి తీసుకుని మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇన్స్‌పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్ కథనం ప్రకారం...గంగాబౌలి బిలాల్ మజీద్ జీర్రా ప్రాంతానికి చెందిన సయ్యద్‌ఖాజా కుమారుడు సయ్యద్ ఇమ్రాన్‌ఎలియాస్ ఇమ్రాన్(29)వృత్తి రీత్యా డోర్‌లకు పాలిషింగ్ చేస్తుంటాడు.ఈనెల 22వ తేదిన కెహెచ్‌కె పంక్షన్‌హాల్ వద్ద పార్కింగ్ చేసి ఉంచిన వాహనాన్ని దొంగలించాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.ఎట్టకేలకు పోలీసులు ఇమ్రాన్ పట్టుకుని విచారించగా మూడు వాహనాలను దొంగలించినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు.వెంటనే ఇమ్రాన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును కుల్సుంపురా ఏసిపి మహ్మద్‌జావేద్ ఆధ్వర్యంలో అదనపు ఇన్స్‌పెక్టర్ మహ్మద్ ఆసీఫ్ పర్యవేక్షణలో డిఎస్ఐ డి.నర్సింగ్‌రావు దర్యాప్తు చేస్తున్నారు.సకాలంలో వాహనాల దొంగను పట్టుకున్న క్రైం సిబ్బంది ముఖేష్,నిరంజన్, నర్సింహ్మ,పి.శివకుమార్‌లను ఇన్స్‌పెక్టర్ సిహెచ్.శ్రీనివాస్ అభినందించారు.

## విద్యుత్ సంస్థల్లో బిసిఉద్యోగులు, ఇంజనీర్లకు అన్యాయం

**-పదోన్నతులు సమీక్షించి సామాజిక న్యాయం చేయాలి**

**-బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య**



డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య,కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:**

విద్యుత్ సంస్థల్లో బిసి ఉద్యోగులు, ఇంజనీర్లకు అన్యాయం జరగుతుందని దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్షించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో పదోన్నతులపై సిఎం సమీక్షించి సామాజిక న్యాయం చేయాలన్నారు. అలాగే 2009 తర్వాత నేరుగా నియమించబడిన ఉద్యోగులకు మెరిట్ ఆధారంగా జూనియర్ లైన్‌మెన్, సబ్ ఇంజనీర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్,జూనియర్ పర్సనల్ ఆఫీసర్, కెమిస్ట్ అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులకు పదోన్నతులు కల్పించాలన్నారు. అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 1999 నుంచి 2004 వరకు ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఆర్టిజన్ ఉద్యోగులకు రెగ్యూలర్ ఉద్యోగుల నిబంధనలు వర్తింప జేయాలని కోరారు. అలాగే విద్యుత్ సంస్థల్లో 50శాతం డైరెక్టర్ పోస్టులను బిసి అధికారులచే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, రాష్ట్ర నాయకులు నీలారపు రాజేందర్, ఎన్.సదానందం, ఎం.విజయ్ కుమార్, కొమురవెల్లి రవీందర్, పి.యాదగిరి, డాక్టర్ చంద్రుడు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్లది కీలకపాత్ర

**-డైరీ ఆవిష్కరణలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**



డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి భట్టివిక్రమార్క ఏఈ అసోసియేషన్ ప్రతినిధులు

**హైదరాబాద్,జనవరి 25,ప్రభాతవార్త:**

విద్యుత్ సంస్థల్లో అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ)లది కీలక పాత్ర అని డిప్యూటీ సిఎం, విద్యుత్‌శాఖ మంత్రి మల్లుభట్టివిక్రమార్క అన్నారు. ఈమేరకు గురువారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీ 2024ను తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఈలు విద్యుత్ వినియోగదారులతో నేరుగా సత్సంబంధాలు కలిగి ఉండి పనిచేస్తారని ,అందువల్ల విద్యుత్ సంస్థల్లోని మంచిచెడులన్నీ పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుందన్నారు. కావున క్షేత్రస్థాయిలో జరిగే విషయాలు ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చి సంస్థకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ టిఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్ కంపెనీలల్లో అర్హత ఉన్న ఏఈలందరికీ డివిజనల్ ఇంజనీర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు ఎన్నెట్ల రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, ట్రాన్స్‌కో అధ్యక్షులు యాదగిరి, జెన్‌కో అధ్యక్షులు సరోత్తమ, వినోద్, వెంకన్న, మహిళా ప్రతినిధి ప్రియాంక పాల్గొన్నారు.

### అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : కొంతం దీపిక

**కంటోన్మెంట్,జనవరి 25 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సూచించారు. గురువారం ఈస్ట్ మారేడ్‌పల్లిలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను ఆమె పర్యవేక్షించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఇంజనీర్ రవిందర్, కొంతం నరేశ్ పాల్గొన్నారు.

## డాక్టర్ రాధా కుసుమ ఆధ్వర్యంలో 'కవిసమ్మేళనం'

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకట దీక్షితులు కళావేదికలో కలం స్నేహం సంగీత, సాహిత్య, సామాజిక సేవా సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాధా కుసుమ ఆధ్వర్యంలో 'కవిసమ్మేళనం' కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి జోన్ డీసీపీ రావుల గిరిధర్ హాజరై ప్రససంగించారు. అద్భుతంగా వ్యక్తీకరించే తత్వం ఒక్క తెలుగుభాషకే ఉందని, తెలుగుభాషను కాపాడుకోవడంతో పాటు ధర్మాన్ని వ్యాప్తి చేయడం ఇతరులను గౌరవించడం వంటి అంశాలపై దృష్టిని సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాప అధ్యక్షుడు గోపాల్ ఆచార్య, గౌరవ అధ్యక్షురాలు అరుణకుమారి, కోశాధికారి సిహెచ్. హరిప్రియ, కలం స్నేహం అడ్మిన్‌లు గీతాశ్రీ స్వర్గం, చిత్ర స్నేహం అడ్మిన్‌లు సావిత్రి దేశాయి, సుధా మండవ, గౌతమి, కథా స్నేహం అడ్మిన్ రాధిక కానుగు, నాట్య స్నేహం అడ్మిన్ సరళ కొండన్ తదితరులు పాల్గొన్నారు.

### చిక్కడపల్లి పిఎస్‌ను సందర్శించిన ట్రైనీ ఐపీఎస్ అధికారులు

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** ట్రైనీ ఐపీఎస్ అధికారులు గురు వారం చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సీతయ్య వారికి స్వాగతం పలికి స్టేషన్‌లో ఉన్న ఏర్పాట్లను వివరించారు. శిక్షణలో ఉన్న ఐపీఎస్ అధికారులు రిషభ్ శుక్లా, ఉత్తమ్‌లు సందర్శించిన వారిలో ఉన్నారు. పోలీసుస్టేషన్‌లలో మౌలిక వసతుల కల్పన, ఎస్‌హెచ్‌ఓ గది, హెల్ప్‌డెస్క్, బ్యారక్‌లు, సబ్ ఇన్స్పెక్టర్‌లకు చెందిన ఛాంబర్‌లు, రైటర్ గది ఇతర సదుపాయాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్‌లు నాగరాజు, కె.శశిపాల్‌రెడ్డి, పి.అభిలాష్, ఎం.కోటేశ్వరరావు, మౌనిక పాల్గొన్నారు.



కుంచావరంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నా అంబేద్కర్ ప్రజా సంఘాల నాయకులు

## అంబేద్కర్ నవమానించిన వారిని శిక్షించాలి

**బంట్వారం, జనవరి 19 (ప్రభాతవార్త) :** కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా కేంద్రంలోని కోతానూర్ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మండల సరిహద్దు కుంచవరం గ్రామంలో వివిధ అంబేద్కర్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పాలతో శుద్ధి చేసి ఆరు ప్రసంగిస్తూ...ఈ నెల 22న మత దురహంకారులు కొందరు, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేని, చట్టాల పట్ల భయం లేని మూర్ఖులు మత విద్వేషాలను రెచ్చగొట్టేవారు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఇలాంటివారిని తక్షణమే బంధించి కఠిమైన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాహసిల్దార్ సుభాష్ కు అందజేశారు. కుంచారం పరిసరాల గ్రామాలైన పోచారం, మొగ్దంపూర్, శివరాంపూర్ లక్ష్మాసాగర్, జిలవర్ష తదితర గ్రామాల అంబేద్కర్ యువజన సంఘాలు, బుడగ జంగాలు, ముస్లిం మైనారిటీ తదితర సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు అంతయ్య, సంజీవ్, బాబురావు, రఘువీర్, పురుషోత్తం, రవి, రంగయ్య, అర్జున్, గోరేమియా, మొగులానా, కుమ్మరి నరసింహులు, టీ వెంకటేశం, మల్లెషం, బీ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయం

### ఒకరిపై కేసు నమోదు



బెల్ట్ షాప్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు లభించిన మద్యం బాటిల్స్

**బంట్వారం, జనవరి 25 (ప్రభాతవార్త) :** గత ప్రభుత్వంలో ఏమోగాని న వాతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో సైతం విచ్చలవిడిగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాప్‌ల నిర్వాహకులు మద్యాన్ని భహిరంగంగా విక్రయిస్తున్నారు. గురువారం పోలీసులు నిర్వహించిన దాడులతొ ఈ విషయం భహిర్గతమైంది. మండల కేంద్రంలోని వైన్స్ పక్కనె ఉన్నాఓ బెల్ట్ షాపులో ఉదయం 6 గంటల న ుండి మద్యం బాటిల్స్ విక్రయిస్తున్నారన్నా విషయం తెలుసుకున్న పోలీసులు బుధావరం ఉదయం 10 గంటల ప్రాంతంలో అక్కడికి చేరుకొని బెల్ట్ షాప్ నిర్వహకుడిని విచారించారు. ఈ విచారణలో దుకాణంలో సుమారు 24 మద్యం బాటిల్స్ దొరికినట్లు ఎస్సై ఆనంద్ కుమార్ చెప్పారు. అయితే అప్పటికే వివిధ రకాల మద్యం బాటిల్స్ విక్రయించినట్లు పేర్కొన్నారు. దీంతో బెల్ట్ షాప్ నిర్వహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ఇక నుంచి బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## భక్తిశ్రద్ధలతో సీతారామ శోభాయాత్ర



సీతారామ శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు

**శంషాబాద్ జనవరి25,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామంలో సీతారాముల కళ్యాణం అనంతరం శోభాయాత్రను నిర్వహించారు. అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష సందర్భంగా బుధవారం రాత్రి పెద్ద గోల్కొండ గ్రామంలో ప్రత్యేకంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి బిసి మోర్చా కన్వీనర్ అనగోనే భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరి సమక్షంలో కళ్యాణ వేడులకను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో ఒడి బియ్యం వండి గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారి ,అమ్మవారి విగ్రహాలను భాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు యువతి ,యువకులు, గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ సభల ద్వారా ఎంతో మేలు

### కాముని బాయి లక్ష్మయ్య

**శంషాబాద్ జనవరి25,ప్రభాతవార్త :** గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి కావలసిన ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారా గ్రామానికి ఎంతో మేలు జరుగుతుందని పెద్ద గోల్కొండ గ్రామ సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య అన్నారు. సర్పంచ్ లక్ష్మయ్య అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై గ్రామస్తులను అడిగి వివరాలు సేకరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు విద్యుత్ సమస్యలను గ్రామస్తులు వారి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో అర్ధంతరంగా నిలిచిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య తెలిపారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ ,బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుజాత, ఎంపిటిసి సభ్యుడు యాదగిరి ,ఉప సర్పంచ్ అమృత గౌడ్, పంచాయతీ సభ్యులు మణెమ్మ, శ్రావణి పాండు రంగారెడ్డి, సురేష్ యాదవ్, కట్ట వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రలి ఇంటా తులసి మొక్క ఉండాలి : భాస్కర్ గౌడ్

**శంషాబాద్ జనవరి25,ప్రభాతవార్త :** ఆరోగ్యంతో పాటు ఐశ్యర్యాన్ని ప్రసాదించే తులసి మొక్క ప్రతి ఇంట్లో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఓబిసి సెల్ కన్వీనర్ అనగోనే భాస్కర్ గౌడ్ అన్నారు. తులసి మొక్కతో కూడిన పూలకుండీలను ఆయన ప్రతి ఇంటికి బహుకరించారు. తులసి మొక్క ఇంట్లో ఉండడం శుభసూచికమని ప్రతి ఇంట్లో దీనిని తప్పకుండా పెంచుకోవాలని అన్నారు. అనేక రకాల ఔషద గుణాలు కలిగి ఈ మొక్క ద్వారా లక్ష్మీ కటాక్షం కూడా లభిస్తుందని భాస్కర్ గౌడ్ సూచించారు. ప్రతి ఇంటికి మేలు చేసే ఇలాంటి మొక్కలు ప్రతి ఇంట్లో ఉండాలనే ఉద్దేశంతో దాదాపు 400తులసి కుండీలను గ్రామంలో ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. తులసి కుండీలు రానివారు ఉంటే తనను సంప్రదించాలని అనగోనే భాస్కర్ గౌడ్ సూచించారు.



బంట్వారం అంబేద్కర్ కూడలి వద్ద వుద్యార్థులు, అదికారులు నిర్వహించిన మానవహారం



90 ఏళ్లు దాటిన ఓటర్లను సన్మానిస్తున్న తహసీల్దార్, తదితరులు



జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



షాద్‌నగర్ ముఖ్యకూడలిలో మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

# ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు

## అవగాహన ర్యాలీలు, మనవహారాలు

**షాద్‌నగర్, జనవరి 25, (ప్రభాతవార్త) :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణ పరిధిలో రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమక్షంలో గురువారం స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ముఖ్యకూడలిలో మానవహారం నిర్వహించి ఓటు హక్కు గురించి పలువురు అధికారులు మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి పౌరుని హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు, యువకుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకన్న, ఫరూఖ్‌నగర్, కేశంపేట, నందిగామ, కొత్తూరు, చౌదరిగూడ తహసీల్దార్లు పార్థసారథి, విజయ్‌కుమార్, నిజాం, అయ్యప్ప, జానకి, ఫరూఖ్‌నగర్ ఆర్‌ఐలు సలీం, విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాస్, ఎం.ఎల్‌హెచ్‌ఓ వైద్య అధికారి డాక్టర్ జగదీష్, డాక్టర్ కార్తీక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### బంట్వారంలో..

**బంట్వారం, జనవరి 19 (ప్రభాతవార్త) :** ప్రజాస్వా మ్యంలో ఓటు హక్కు అనేది ఎంతో ముఖ్యమైనదని, ఓటు వజ్రాయుధం లాంటిదని తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం 'జాతీయ ఓటరు దినోత్సవం' సందర్భంగా మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు తమ పేర్ల ను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు ఎంఈఓ చంద్రప్ప, ఎస్సై ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు సుద ర్శన్, రామ్‌చందర్ పాల్గొన్నారు.

### చౌడాపూర్‌లో..

**చౌడాపూర్ జనవరి25, ప్రభాతవార్త :** 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం చౌడపూర్ మండల కేంద్రంలో ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని తహసీల్దారు ప్రభులు ఆధ్వర్యంలో నిర్వహించారు. 90 సంవత్సరాలు దాటిన ఓటర్లకు అమ్మపురం రామయ్య, బుక్క బురాన్‌లను సన్మానించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు ఇచ్చిన ఆయు ధం ఓటు, ప్రజలు ఓటు అమ్ముకోకుండా నిజాయితీగా ప్రజా స్వామ్య ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. ఆర్ఐ లింగప్ప, సర్పంచ్ రంగారెడ్డి, ఉప సర్పంచ్ శివ కుమార్, సెక్రటరీ రాజిరెడ్డి ఉపాధ్యా యులు తిమ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

### కోట్‌పల్లిలో..

**కోట్‌పల్లి, జనవరి 25, ప్రభాతవార్త;** సమాజ నిర్మాణానికి ఓటు హక్కు ఎంతో బలమైన పునాది అని తహశీల్దార్ అశాజ్యోతి అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14,వ జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించి విద్యా



ర్థులచే మానవహారం ఏర్పాటు చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ. ఓటు ఓశక్తి ...సమ సమాజ నిర్మాణానికి సంధించే బ్రహ్మాస్త్రం అని అందరు ఓటు సద్వినియోగం పరుచుకోవాలన్నారు. మండల విద్యాధికారి చంద్రప్ప, స్థానిక ఎస్సై స్రవంతి, ఉపాధ్యాయులు అంజయ్య, మల్లేశం, సంతోష్‌కుమార్, కలిమోద్దిన్, ఉపాధ్యాయురాలు ఉమామహేశ్వరి, సీఆర్పీ నర్సిములు, తదితరులు పాల్గోన్నారు,

### శంషాబాద్‌లో..

**శంషాబాద్ జనవరి25, ప్రభాతవార్త :** దేశంలో మొట్టమొదటి సారిగా తమ ఓటును నమోదు చేసుకున్న యువతను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురు వారం ప్రసంగించారు. శంషాబాద్ మండల బిజెవైఎం అధ్యక్షుడు జూకల్ ఎంపిటిసి బుక్కా ప్రవీణ్ కుమార్, శంషాబాద్ మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షుడు పిల్లన గోవిలా వంశీ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్ఎమ్ ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన యువ ఓటర్ల సమ్మేళనంలో ప్రధాని ప్రసంగాన్ని స్క్రీన్‌పై ప్రదర్శించారు. దేశానికి రక్షణ కల్పించి దేశ భవిష్యత్తును ఆకర్షించే వారిని ఎనుకోవాలని ఆయన సూచించినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రోగ్రాం ఇంచార్జ్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### సమాజాన్ని మార్చే ఆస్త్రం... ఓటే

**తాండూరు, జనవరి 25, ప్రభాతవార్త :** సమాజాన్ని మార్చే ఏకైక పాసుపతాస్త్రం ఓటు. అలాంటి హక్కును అందరు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు తహసిల్దార్ తారాసింగ్ సూచించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఇందిరాచౌక్ వద్దకు చేరుకుని మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తారాసింగ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఓటు ప్రతి ఒక్కరి ఆయుధమని, భవిష్యత్తును సుగమ్యంగా మార్చు కునేందుకు ఈ ఆయుధాన్ని సక్రమంగా వాడుకోవాలని అన్నారు. డిప్యూటి తహశీల్దార్ విజయేందర్, ఆర్ఐ రాజారెడ్డి, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, వివిద కళాశాలల, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

సినీయర్ ఓటర్లకు తహసిల్దార్ సిబ్బంది సన్మానం

### దోమలో..

**దోమ. జనవరి 25 ప్రభాతవార్త.** ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుదం లాంటిదని అట్టి ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని దోమ డిప్యూటి తహసిల్ దార్ నర్సిములు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగ గురువారం నాడు దోమ తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సినీయర్ ఓటర్లను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు పారం 6 ద్వారా మీసేవా కేంద్రాలలోగాని, ఎక్కడైన దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పేరు, అడ్రస్ మార్పు కోసం కూడ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుదర్శన్, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులుపాల్గోన్నారు.

### మేడ్చల్‌లో..

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలో జాయతీ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయాల్లో దినోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి, ఓటును సద్వినియోగం పర్చుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలటీల చైర్ పర్సన్‌లు లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, దీపికా నర్సింహరెడ్డి, మేడ్చల్ ఎంపిడిఓ పద్మావతి, మున్సిపల్ కమిషనర్లు రాములు, త్రిలేశ్వర్ రావు, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులుపాల్గొన్నారు.

### కందుకూరులో..

**కందుకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజా స్వామ్యానికి పునాదిరాయి వంటిదని ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు తహసీల్దార్ గోపాల్ తెలిపారు. జనవరి 25 వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో విద్యార్థులు, యువకులు ఉద్యోగులతో మండల కార్యాలయం నుండి మండల కేంద్రం చౌరస్తా హైద్రా బాద్–శ్రీశైలం జాతీయ రహదారివరకు ర్యాలి నిర్వ హించి ప్రతిజ్ఞ చేయించారు. పోలీస్ సిఐ విష్ణువర్ధన్‌రెడ్డి, అర్ఐ ప్రేం ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

### కీసరలో..

**కీసర, జనవరి25, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, జాతి, ప్రాంతం, కులం, వర్గం, బాష ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ కుమార్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్, కో ఆప్షన్ సభ్యులు షఫీ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఓటు వినియోగం నిర్వహిస్తున్న ప్రతిజ్ఞ



జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం




నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 కిలోల గంజాయితో పట్టుబడిన నిందితులను మీడియాకు చూపిన సీఐ మల్లయ్య

## 3 కిలోల ఎండు గంజాయి పట్టివేత

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25, ప్రభాత వార్త:** ఓ ఇంటిలో ఐదు లక్షల విలువ గల మూడు కిలోల ఎండు గంజాయిని పట్టుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మేడిపల్లిలో గురువారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ మల్లయ్య కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు మేడిపల్లి మండలం బొల్లిగూడ సూరజ్‌నగర్ కాలనీలోని ఓ ఇంటిపై పోలీసులు దాడిచేసి సోదాచేయగా రెండు కిలోల ఎండు గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. అదే ఇంటిముందు పార్కుచేసి ఉన్న స్కూటీని తనిఖీ చేయగా అందులో నుండి కిలో ఎండు గంజాయితో పాటు మొత్తం 3 కిలోల గంజాయి లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఇంటిలో గంజాయి నిల్వఉంచి అక్రమార్జనకు పాల్పడుతున్న బంగారి సాయికుమార్ ( 19 ) విచారించగా ఒరిస్సా ప్రాంతం నుండి గంజాయిని ఇక్కడకు తీసుకువచ్చి ఇక్కడి కళాశాల విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇతనికి సహకరించిన నాగారం మున్సిపల్‌లోని ఎస్వీనగర్‌కు చెందిన కర్రి శివాజీ ( 23 ) అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇరువురి నిందితుల నుండి మూడు కిలోల గంజాయితో పాటు స్కూటీ, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో సీఐ మల్లయ్యతో పాటు ఎస్సైలు పురుషోత్తం రెడ్డి, శ్రావణిలు పాల్గొన్నట్లు తెలిపారు.

## పాఠశాల స్తాయినుండే చిన్నారులకు క్రీడపట్ల అంగాహన పెంచి ప్రోత్సహించాలి

**కందుకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** చదువుతోపాటు అటల పోటీలలో రానిస్తేమంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థి దశనుండే అటలపో టీలపై దృష్టి పెట్టాలని మీర్ఖాన్‌పేట ఉన్నతపాఠశాల ప్రధానోపాద్యాయులు టి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మీర్ఖాన్‌పేట గ్రామానికి చెందిన ధాతలు కె మదన్‌పాల్‌రెడ్డి, మద్ది శ్యాంసుందర్, వంగూరి వెంకటేష్, శ్రీశైలం యాదవ్ లు సుమారు రూ 1.25.000 విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపినీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాటాలడుతు పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపి నీ చేయడం సంతోషకరమని అభినందనీయమని స్పూర్తిదాయకమన్నానారు. పాఠశాల ఉపాద్యాయులతోపాటు పంచాయతీ వార్డు సభ్యులు కాకి మంజుల, వంగూరిసాయిలమ్మ, కడారిమహేష్, పెద్దలు కాకి నర్సింహ్మా, తిరుపతి, మధుసూదన్, జంగయ్య, వెంకటేష్, రాఘవేందర్, శ్రీకాంత్, వినోద్, తదితరలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫేక్ బిల్లులకు పేమేంటు చేయొద్దని కార్యదర్శికి వార్డు సభ్యుల ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25, ప్రభాత వార్త:** మండంలోని కొర్రెముల గ్రామ సర్పంచ్‌కు బకాయి ఉన్నట్లు చూపిస్తున్న ఫేక్ బిల్లులకు పేమేంటు చేయరాదని మేజారిటీ పంచాయతీ సభ్యులు కార్యదర్శికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీలో ఆన్‌లైన్ ద్వారా ఇచ్చిన ఇంటి అనుమతుల విషయమై పూర్తి వివరాలు పంచాయతీ సభ్యులకు తెలుపాలని కోరారు. సర్పంచ్ పంచాయతీ నిధులు కొల్లగొట్టేందుకు సృష్టించిన ఫేక్ బిల్లులకు పంచాయతీ నిధులు చెల్లించరాదని నిబంధనలు అతిక్రమించి పేమేంట్ చేస్తే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పంచాయతీ సభ్యులు యెరుకల దుర్గారాజు గౌడ్, జి. లక్ష్మి, భార్గవి, బాస్కర్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

## రైల్వే డిఆర్‌ఎంకు జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి వినతి



ఇండియన్ రైల్వేస్ డిఆర్‌ఎం లోకేష్ విష్నోయ్‌కి వినతి పత్రం అందజేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇండియన్ రైల్వేస్ డిఆర్‌ఎం లోకేష్ విష్నోయ్‌కి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. గురవారం ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వెళ్లి వినతి అందజేసిన అనంతరం జడ్పీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడ్చల్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నలిచిపోవడంతో ప్రయాణికులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ ఇబ్బందులు తొలగించే విదంగా వెంటనే బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కుమార్ యాదవ్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు నవీన్, రాజశేఖర్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం ఖాయం

**కొడంగల్, జనవరి 25ప్రభాతవార్త** విద్యార్దులు ఏకాగ్రత, పట్టుదలతో చదివితే పరీక్షలో విజయం సాధించడం ఖాయమని కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు. పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో గురువారం పట్టణంలోని బీసీబాలుర వసతి గృహంలో పదవ తరగతి పోటీ పరీక్షల మెటీరియల్‌ను విద్యార్దులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్దులు పాఠశాలలో ఉపాద్యాయులు చెప్పె పాఠాలను శ్రద్దగా వింటూ ఏకాగ్రత, పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్దానాలు చేరుకోవా లన్నారు. పది పరీక్షల మెటిరియల్‌ను సద్వినియోగం చేసుకొని వంద శాతం ఉత్తీర్ణత సాధిం చేందుకు కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో కాంగ్రేస్ నాయ కులు సోమశేఖర్, హస్టల్ వార్డెన్‌లు రాధిక, హనుమంత్‌రెడ్డిలతో పాటు వసతి గృహం విద్యార్దులు పాల్గొన్నారు.



పదవ తరగతి మెటీరియల్‌ను విద్యార్దులకు అందిస్తున్న కాంగ్రేస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి, వార్డుసభ్యులు

## పదేళ్ల కాలం ఎంతో అనుభవం ఇచ్చింది : సర్పంచ్

**దోమ. జనవరి 25 ప్రభాతవార్త.** పదెళ్ళ సర్పంచ్ పదవి కాలంలో ఎంతో అనుభంను ఇచ్చిందని దోమ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు. సర్పంచ్ పదెళ్ళకాలం ముగిసిన సందర్భముగ గురవారం నాడు దోమ గ్రామ పంచాయతీ కార్యాలయములో వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూప్రభుత్వం నుండి గ్రామపంచాయతీకి నిదులు సక్రమంగా రాలేనందున అబివృ ద్దిలో కొంత జాప్యం జరిగిందనిఅన్నారు. గ్రామ ప్రజలకు సక్రమంగా తాగు నీరు అందించామని, వీదిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఇంటి నుండిట్రాక్టర్ల ద్వారా చెత్తసేకరణ చేపట్టి గ్రామాన్ని అబివృద్ధి పరిచా మని అన్నారు. ఈ సందర్భముగ పాలక వర్గంకుసన్మాన కార్యక్రమము త్వరలో చేపట్టుతామని అన్నారు. ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు మెంబర్లువసం త్‌రావు, నిరోషా, లక్ష్మన్, రమేశ్, గౌస్, వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఒకే కాన్పులో నలుగురు బిడ్డలు

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త :** ఒకే కాన్పులో నలుగురు బిడ్డలకు ఓ తల్లి జన్మనిచ్చిన సంఘటన మేడ్చల్‌లో జరిగింది. మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాకు చెందిన సులోచన (22)ను మొదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన అనిల్ కుమార్‌తో వివాహం కాగా వారు జగద్గిరిగుట్టలో నివాసం ఉంటున్నారు. ఆమె ఇటీవల గర్భం దాల్చడంతో మేడ్చల్ మండలంలోని ఘన్‌పూర్ గ్రామ శివారులో గల మెడిసిటి ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నది. తల్లిగారింటి వద్ద ఉన్న ఆమె గురువారం మెడిసిటి ఆస్పత్రికి వెళ్లగా సమస్య ఉందని గుర్తించిన వైద్యులు డెలివరీ చేయాలని తెలియజేశారు. గైనాకాలజిస్ట్ కల్పన ఆమెకు సాదారణ కాన్పు చేయగా, ఈ కాన్పులో ఇద్దరు మగ బిడ్డలు, ఇద్దరు ఆడ బిడ్డలు జన్మించారు. తల్లి, పిల్లలు ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. కాగా పిల్లల బరువు తక్కువగా ఉండటంతో వారిని నగరంలోని నీలోఫర్ దవాఖాకాకు తరలించారు.



మెడిసిటి ఆస్పత్రిలో చిన్నారులు



దళిత కళాకారులకు డప్పులు, టీషర్టు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కావేరి

## దళితులు అన్ని రంగాల్లో ఎదగాలి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25, ప్రభాత వార్త:** దళితుల జీవన విధానం ఆర్థిక స్థితిగతుల్లో ఎదుగుదల ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మశ్చేందర్ రెడ్డి, వైయస్ ట్రస్టు ఆధ్వర్యంలో దళిత డప్పు కళాకారులకు ఉచితంగా టీషర్ట్సు, డప్పులు పంపిణీ చేశారు. అన్ని రంగాల్లో దళితులు అభ్యున్నతి సాధించినప్పుడే సమాజప్రగతి సాధ్యమౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. కావేరిమశ్చేందర్‌రె డ్డితో పాటు మాజీ ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, నాయ కులు వై. మశ్చేందర్ రెడ్డి, సాయిలు, కాసుల వెంకటేశ్ గౌడ్, మహే శ్, గుమ్మడిప్రవీణ్, చిలకమారి రాము, దళిత కళాబృందం చిలకమారి శ్రీరాములు, ఉపేందర్, శ్రీనివాస్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా మూడు ఫోన్లు అప్పగింత




బాధితులకు సెల్‌ఫోన్లు అందిస్తున్న ఎస్ఐ

**బషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** అధునాతన టెక్నాలజీ ద్వారా మూడు ఫోన్లను స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేసినట్లు బషీరాబాద్ పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన రంగారెడ్డి దామర్చెడు గ్రామానికి చెందిన వడ్ల అనిల్ జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల బాలు వేరువేరు ప్రదేశాలలో వారి మొబైల్‌లను పోగొట్టు కున్నారు. అనంతరం బషీరాబాద్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ ద్వారా శోధించి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని అట్టి మొ బైల్ పోగొట్టుకున్న యజమానులకు ఎస్ఐ వేణుగోపాల్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా తమ ఫోన్లను అందుకున్న యజమాను లు ఎస్ఐకి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**సొంత నిధులతో కుట్టుమిషన్లు అందజేసిన సీతారాంరెడ్డి**

**హర్షం వ్యక్తం చేసిన తహసీల్దార్ గౌతమ్‌కుమార్**



కుట్టు మిషన్లను పంపిణీ చేసిన మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్

**మొయినాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** గ్రామాల్లో మహిళల జీవనోపాధి కోసం సొంత నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీ యమని మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. గ్రామంలోని 320 మంది మహిళలకు కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేసి మహిళల ఆర్థిక స్వావలం బనకు తోడ్పాటును అందించిన సురంగల్ గ్రామానికి చెందిన గుమ్మా ల సీతారాంరెడ్డి దాతృత్వాన్ని తహసీల్దార్ కొనియాడారు. యు వత ఇలా తమకు తోచిన స్థాయిలో సహాయం చేయడం ద్వారా గ్రామాల్లో పేదరికాన్ని తగ్గించవచ్చునని అన్నారు. గుమ్మాల సీతారాంరెడ్డి అం దించిన కుట్టుమిషన్లను తహసీల్దార్ గౌతమ్‌కుమార్ చేతుల మీదుగా గురువారం ఆయా మహిళలకు అందజేశారు. ఆర్ఐ చంద్రమోహన్, వార్డు సభ్యులు గుమ్మళ్ల విక్రంరెడ్డి, కొంగరి నారాయణరెడ్డి, నాయ కులు ప్రశాంత్ గౌడ్, ఈగ వినాయక్‌రెడ్డి, చేగూరి మధుసూ ధన్‌గౌడ్, బొర్ర జగన్, దుర్గం అంజయ్య యాదవ్, బొర్ర సందీప్, శంభుయాదవ్, బొర్ర శివకుమార్, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తాండూరు పట్టణ సీఐగా సంతోష్‌కుమార్

**తాండూరు, జనవరి 25, ప్రభాతవార్త :** తాండూరు పట్టణ సీఐగా సంతోష్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. గురువారం తాండూరు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజేందర్‌రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరిం చారు. ఐజీ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్‌ను తాండూరు పట్టణ సీఐగా బదిలీ చేశారు. ఈ మేరకు నూతన సీఐగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. పట్టణ సీఐగా పనిచేస్తున్న రాజేం దర్‌రెడ్డి సుమారు రెండున్నరేళ్ల పాటు విధులు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి ఏక పక్షంగా వ్యవహరిం చినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం రాజేందర్‌రెడ్డికి పోస్టింగ్ ఇవ్వకుండా వేయిటింగ్‌లో ఉంచినట్లు సమాచారం.

## శ్రీసాయి ముక్తిధామంలో జరిగిన ప్రత్యేక పూజలు..అన్నదాన కార్యక్రమం

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని శ్రీసాయి ముక్తిధామం (శ్రీసాయిబాబ ఆలయం)లో ఫౌర్ణమి సందర్భంగ అభిషేకం, ప్రత్యేక పూజలు ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. గురువారం శామీర్‌పేట శ్రీసాయిముక్తిధామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీసాయిబాబను దర్శించుకున్నారు. మధ్యాహ్నం జరిగిన హారతి కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. శ్రీసాయిబాబాను దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆ తరువాత శ్రీసాయిముక్తిధామంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి దర్శిం చుకున్నారు. దాతల చేయూతతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్ర మాలు శ్రీసాయిముక్తిధామం వారు నిర్వహిస్తున్నారు. ఈ పూజా, అన్నదాన కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ భక్తులతో పాటు వివిధ గ్రామాల భక్తులు పాల్గొని శ్రీసాయిబాబ ఆలయంలో మొక్కుకులు తీర్చుకుని ఆశీర్వాదాలు అందుకున్నారు.

## గట్టుమైసమ్మ అమ్మవారి చీరల బహిరంగవేలం

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని గట్టుమైసమ్మ అమ్మవారి చీరెలను బహిరంగ వేలం వేయనున్నట్లు శ్రీగట్టుమైసమ్మ గుట్ట దేవాలయం ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఎల్.భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. గట్టుమైసమ్మ అమ్మవారికి భక్తుల నుంచి కానుకలుగా వచ్చిన చీరెలను (అమ్మవారికి అలంకరించిన) చీరెలను జనవరి 28, ఫిబ్రవరి 4, ఫిబ్రవరి 11 తేదీలలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఆమె తెలిపారు. జాతర రోజు నుంచి మూడు ఆదివారాల పాటు అమ్మవారి కానుకలను దేవస్థానం ప్రాంగణంలో ఉదయం 10:30 గంటలకు వేలం ద్వారా విక్రయిస్తామని ఆసక్తి కల్గిన వారు వేలంలో పాల్గొనాలని ఈఓ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా..సేవలు అందిస్తా

**మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి**

**శామీర్‌పేట, జనవరి 25, ప్రభాతవార్త**

ప్రజలకు అందుబాటులో ఉంటానని, సేవలు అందిస్తానని, ఇటీవలి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించి రెండవ సారి ఆదరించారని ప్రజాసేవ చేస్తా ఆశీర్వాదాలు ఉండాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి స్పష్టం చేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలో గ్రామపంచాయతీ కార్యాలయ నూతన భవనాన్ని ఆయన విచ్చేసి ప్రారంభించారు. దాతల చేయూతతో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించి ప్రారంభించారు. ఉద్దెమర్రి గ్రామ సర్పంచు యాంజాల అనురాధరవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ భవన పూర్తి కావటంతో ఆయన విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి మాట్లాడుతూ తాను ఎన్నికలకు ముందే గ్రామంలో స్వంత నిధులతో సిసి రోడ్ల నిర్మాణం, దేవాలయాల నిర్మాణాల పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు గెలిచాక పనులు చేస్తానంటారని, తాను ఎన్నికలకు ముందే స్వంత నిధులతో అభివృద్ధి పనులు రోడ్లు, ఆలయాల నిర్మాణాలు, చేయూత నివ్వటం జరిగిందన్నారు. ఉద్దెమర్రి గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కోసం దాతలు ఉద్దెమరి గ్రామ పెద్దలు, రాష్ట్ర పిసిసి నాయకులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి సుమారు 13లక్షల రూపాయలు విరాళంగ అంద జేసినందుకు దన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగ మరి కొందరు దాతలు కూడ ముందుకు వచ్చి చేయూత ఇవ్వటంతో పలువురు దాతలను ఘనంగ సన్మా నించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, గ్రామ సర్పంచు అనురాధ రవీందర్‌రెడ్డి,డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపసర్పంచు కృష్ణారెడ్డి, పలువురు వార్డుసభ్యులు, కార్యదర్శి, కోఆప్షన్‌సభ్యులు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, నాయకులు వి.మురళీగౌడ్‌పాల్గొన్నారు.

## యాద్గార్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**కీసర,జనవరి25,ప్రభాతవార్త:** యాద్గార్‌పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి,మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మాల్లారెడ్డి అన్నారు.గురువారం మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నియో జకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపంచడానికి మరింత కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు,మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ తర్రె మల్లేష్,పంచాయతీ కార్యదర్శి సుదర్శన్,ఎంపిటిసి జూపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీ బూత్ లెవల్ కన్వీనర్ శిక్షణ శిబిరానికి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**కీసర,జనవరి25,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను త్వరలో నెరవేరుస్తుందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ఎల్బినగర్ స్టేడియంలో నిర్వహించిన కాంగ్రెస్ కమిటీ బూత్ లెవల్ కన్వీనర్ శిక్షణ శిబిరానికి మండలంలోని వివిద గ్రామాల నుండి భారీగా తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కందాడి శివరాంరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దం మల్లేష్ యాదవ్,నాయకులు రామారం ప్రదీప్‌కుమార్,ప్రవీణ్,వెంకట్ చారీ, పోషబోయిన రాజు,మచ్చాని శ్రీశైలం,వరుణ్,చర్లపల్లి క్రిష్ణరెడ్డి పాల్గొన్నారు.

## వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

**కీసర,జనవరి25,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లోని ప్రతి కాలనీలో 100 శాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 2023=2024 ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నులు,ట్రేడ్ లైసెన్స్ వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్,మేనేజర్ చంద్రశేఖర్,శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా?

**రాహుల్‌గాంధీ జూడో యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం**

**జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఫైర్**

**నందిగామ, జనవరి 25, ప్రభాతవార్త** కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ భారత్ జూడో న్యాయ్ యాత్రకు ప్రజలనుంచి వస్తున్న ఆదరణ స్పందన చూసి తట్టుకోలేక బిజెపి నాయకులు రాహుల్ యాత్రనుఅడ్డుకోవాలని ప్రయత్నాలు చేయడం అప్ర జాస్వామికమని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ మండిపడ్డారు. గురువారం ఆయన నందిగామలో మాట్లాడుతూ అస్సాంలో ని సోనిత్ పూర్ జిల్లా లో రాహుల్‌గాంధీ జోడో యాత్ర ను బిజెపి నాయకులు అడ్డుకున్న తీరు దారుణ మన్నారు. రాహుల్‌గాంధీపై బౌతిక దాడికి ప్రయత్నించడం క్షమించరాని నేరం అన్నారు. ఇది ఇది ప్రజాస్వామ్యమా లేక రాచరికమా? అన్ని ఆయన ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాహుల్‌గాంధీపై దాడికి యత్నించిన వ్యక్తులను వెంటను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనె తెలంగాణలో గ్రామాలు ఎనలేని అభివృద్ది చెంది ఆదర్శంగా నిలిచాయని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం, లింగాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవణాలను గురువారం ఎమ్మెల్యే ప్రారంభించి, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగి గ్రామాలను అన్ని విదాలుగా అభివృద్ది చేశారని తెలిపారు. ఏ గ్రామంలో చూసిన వైకుంఠదామం, డంపింగ్ యార్డు, ప్రకృతి వనం, నర్సరీ, క్రీడా మైదానం ఏర్పాటు, ఇంటింటికి తాగు నీటి సరఫరా జరుగుతున్నదని తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణలో గ్రామాలు అభివృద్ది సాదించాయని, ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని 61 గ్రామా పంచాయతీలో అభివృద్దిలో ముందున్నాయని, రోడ్డు లేని గ్రామం ఏ ఒక్కటి లేదని అన్నారు. ప్రతి గ్రామానికి స్వంత నిదులతో రోడ్లు వేయించానని చెప్పారు. ఐదు ఏండ్లుగా గ్రామాలను పంచాయతీ పాలకవర్గ సభ్యులు కష్టపడి అభివృద్ది పర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, మాజీ జడ్పిటిసి శైలజ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు, శ్రీరంగవరం సర్పంచ్ విజయనందరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లక్ష్మీ సంజీవ, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, శేఖర్, గణేష్, మహేందర్, పిఏసిఎస్ చైర్మన్‌లు రణదీప్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, ప్రకాష్, భాగ్యరెడ్డి, నర్సింహ, సంజీవ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో జాతీయస్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం

**దక్ష 3.0 పోస్టర్, వెబ్‌సైట్ ఆవిష్కరణ**

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయస్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవ్ దక్ష 3.0 పోస్టర్, వెబ్‌సైట్ ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23, 24 తేదీలలో ఏయూలో నిర్వహించనున్న ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను వివిధ విభాగాల డీన్లు, పలు విభాగాధిపతులు, నిర్వాహకులు విడుదల చేశారు. దేశంలోని అండర్‌గ్రాడ్‌లందరిని కలిసి నేర్చుకోవడం, పాల్గొనడం, ఒకరినొకరు నెట్‌వర్క్ చేయడం అందించాలనే లక్ష్యంతో 2021-22 సంవత్సరంలో దక్ష 3.0 అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలోని దాదాపు 120 కళాశాల/విశ్వవిద్యాలయాల నుంచి వివిధ టెక్నికల్, నాన్‌టెక్నికల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు యువ ప్రతిభావంతులను తీసుకువస్తానని దక్ష వాగ్దానం చేసిందని తెలిపారు. ఫిబ్రవరి 23, 24 తేదీలలో జరిగే ఉత్సవంలో ఉత్తేజకరమైన ఈవెంట్ల ద్వారా పలు డొమైన్‌లలో విద్యార్థులకు అవగాహన కల్పించడంపై దృష్టి పెడుతుందని పేర్కొన్నారు. అనంతరం దక్ష 3.0 మైబైల్ యాప్‌ని ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీఎస్ఈ డీన్ డాక్టర్ జి.విష్ణుమూర్తితో పాటు ఆయా విభాగాధిపతులు, దక్ష కన్వీనర్ పి.రాజశేఖర్‌రెడ్డి, కో-కన్వీనర్లు బి.రవీందర్‌రెడ్డి, ఎన్.స్వప్నగౌడ్, అడ్మిషన్స్ డీన్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసిఎం ఢీ .. తల్లి కొడుకులు దుర్మరణం



మృతుడు రావుల భాను(ఫైల్)

**ఇబ్రాహింపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:** డిసిఎం ఢీకొట్టడంతో తల్లి కొడుకులు అక్కడిఅక్కడే దుర్మరణం చెందిన ఘటన ఇబ్రాహింపట్నం పోలీస్టే షన్ పరిదిలో చోటుచేసుకుంది. పట్నం ఎస్ఐ మైబల్లి కథనం ప్రకారం వివరా లు ఈవిదంగా ఉన్నాయి. ఇబ్రాహింపట్నం మండలం దండుమైలారం గ్రామా నికి చెందిన రావుల పార్మతమ్మ (39) తో పాటు అమె కొడుకు రావుల భాను (20), లు గురువారం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో దండుమై లారం గ్రామంనుండి ఇబ్రాహింపట్నం వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఇబ్రాహింపట్నం సమీపంలోని వైట్‌గోల్డ్ వద్ద వీరు ప్రయానిస్తున్న మొటారు సైకిల్‌ను గుర్తుతెలియని డిసిఎం వాహనం ఢీకొట్టడంతో తల్లి కొడుకులు అక్కడి అక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన స్తానికులు పోలీసులకు సమాచారాన్ని చేరవేయడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ప్రమాదాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఇబ్రాహిం పట్నం అసుపత్రి తరలించి కేసు నమొదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మైబల్లి తెలిపారు.

## కొడంగల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.292కోట్లతో ప్రణాళికలు

**-కడా ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్,జనవరి 25ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి రూపకల్పనకు గాను రూ.292కోట్లతో ప్రణా ళికలు రూపొందించినట్లు కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డిలు తెలిపారు. గురువారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చైర్‌పర్సన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చైర్మన్ ఉషారాణీ,మున్సిపల్ కౌన్సిలర్‌లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని చేపట్టాల్సిన పనులకు సంభందించిన ప్రణాళికలను మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం ప్రత్యేకాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతు మున్సిపల్ పరిధిలో రానున్న 5 సంవత్సరాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు వాటికి అవసరమైయ్యే రూ.292కోట్ల నిధుల ప్రణాళికలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్,రమేష్,మున్సిపల్ ఏఈ రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాణంలో యువకుల పాత్ర చాలా గొప్పది

**చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ల, జనవరి 25 ప్రభాతవార్త :** నవభారత నిర్మాణంలో యువకుల పాత్ర చాలా గొప్పదని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్‌హాల్‌లో గురువారం నవయువ ఓటర్ల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. అనంతరం మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ...జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా యువతకు ఓటు హక్కు విలువ గురించి మోదీ ప్రసంగించా రన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తా

**చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి.**

**చేవెళ్ల, జనవరి 25 ప్రభాతవార్త :** చేవెళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి అన్నారు. చేవెళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని నెలలుగా ఇబ్బంది పడుతున్న టీచర్స్,చంద్రారెడ్డినగర్ కాలనీ, వీరభద్ర కాలనీ, జర్నలిస్టు కాలనీలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చాలా రోజుల నుంచి పెద్ద సమస్యగా ఉండడంతో సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి అధిక నిధులు వెచ్చించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమస్యలను పరిష్క రించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సమస్యలను పరిష్కరిం చడంతో కాలనీ వాసులు సర్పంచ్ శైలజా ఆగిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ గయాసుద్దీన్, హరికృష్ణ,యాదయ్య, స్వరూప,శ్రీనివాస్, శోభ, కో ఆప్షన్ సభ్యులు పాటి దామోదర్, చాకలి నారాయణ, పుష్పలత, నాయకులు భోజిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నా

**కేసారం గ్రామ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్**

**చేవెళ్ల, జనవరి 25 ప్రభాతవార్త :** కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నానని గ్రామ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ నిధులతో రూ.2లక్షల చొప్పున నాలుగు సిసి రోడ్ల నిర్మాణం ఇటీవల పూర్తిచేయడం జరిగింది. అట్టి సిసి రోడ్లను గ్రామ పంచాయతీ పాల కవర్గంతో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తున్నానని తెలిపారు. గ్రామా న్ని మండలంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండాల రాములు, ఉపసర్పంచ్ రజిత,వార్డు సభ్యులు శారదమ్మ, నర్సిం హ్మారెడ్డి, నర్సింహ్మాగౌడ్,బాలమణి, లక్ష్మమ్మ, ఆంజనేయులు, సంధ్య, కో ఆప్షన్ సభ్యులు చంద్రకళ, దయానంద్‌గౌడ్,రాజిరెడ్డి, నాయకులు శ్రీను, రాజు, వెంకటేష్, అనంతరెడ్డి,పవన్,గ్రామ కార్యదర్శి అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ఘట్‌కేసర్ మున్సిపల్ పూర్తి స్థాయి కార వ్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈమేరకు టీపీసీసీ ఉపాధ్యక్షులు- మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆమోదంతో కమిటీని నియమిం చినట్లు మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ తెలిపారు. మున్సి పల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, బొక్క సుధా కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోరుబోతు నాగరాజు, బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌కె.వాజీద్, ప్రధానకార్యదర్శిగా బర్ల రాధాకృష్ణ, కోశాధికారిగా పి.శశిధరణ్, సంయుక్త కార్యదర్శులుగా మన్నె సత్తిరెడ్డి, తోక రాజు, ఇరిటం శ్రీనివాస్, మామిండ్ల మహేశ్, సామల శ్రీనివాస్, తన్నీరు హరీష్, ఆర్గనైజింగ్ కార్య దర్శులుగా తోక మల్లేశ్, సొల్తి భానుగౌడ్, ఎస్‌కె.జమీర్, కె.బాబురావు, ఎస్. ప్రసాద్, సలహాదారులుగా కొంతం రాంరెడ్డి, కేశవపట్నం అంజనేయులు, కొంతం బాల్‌రెడ్డి, సగ్గు శ్రీనివాస్, అబ్రహంరాజు, జి.సంజీవరెడ్డి, ఎం.ఎ. రహమాన్‌లను నియమించారు. ఈసందర్భంగా నాలుగు కాంగ్రెస్‌పార్టీ అనుబంధ కమిటీలకు అధ్యక్షులను కూడా నియమించారు. మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులుగా గాజుల వీరేందర్‌యాదవ్, ఎస్‌సీ సెల్ అధ్యక్షులుగా మోత్కు పల్లి శ్రీనివాస్, మైనారిటీసెల్ అధ్యక్షులుగా ఫారూఖ్, ఎస్‌టీ సెల్ అధ్యక్షులుగా కుతాడి సురేశ్‌లను నియమించారు. మున్సిపల్‌లో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేసేందుకు అందరూ సహకరించాలని అధ్యక్షులు ముత్యాలు యాదవ్ కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, మీసాల సుధాకర్‌రావు, మొల్గుర ం రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వయోజనులు ఓటుహక్కును వినియోగించుకోవాలి

**ఘట్‌కేసర్, జనవరి 25, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకొని ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎండి.సాబేర్‌అలీ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యా యులు, విద్యార్థులు పట్టణంలోని పలు వీధులలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినా దాలు చేసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యా లయ ఆవరణలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. యువ ఓటర్లు ఎన్నికల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతిఎన్నికల్లో ఓటు వేయాలని దేశ ప్రగతి యువతపైనే ఆధార పడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అను రాధ, ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, ఉపాధ్యాయులు రాంనాథ్‌రెడ్డి, వార్డు అధికారులు, సిబ్బంది, జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్

**హర్షం వ్యక్తం చేసిన టీజేఎస్ కన్వీనర్ సోమశేఖర్**



కోదండరామ్‌కు శుభాకాంక్షలు తెలిపిన సోమశేఖర్

**తాండూరు, జనవరి 25, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమ సారథి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫె సర్ కోదండరామ్‌ను తెలంగాణ రా ష్ట్రంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడంపై వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ టీజేఎస్ కన్వీ నర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సోమశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మీడి యాతో మాట్లాడు తూ.. తెలంగాణ ఉద్యమ సారథిగా కోదండరామ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. పదవులపై ఆశ లేకుండా తెలంగాణ పౌర సమాజాన్ని చైతన్యంగా ఉంచాలని, ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చేందుకు పాలకులపై ఒత్తిడి తీసుకువచ్చి గత పదేళ్లుగా ఎన్నో నిర్బందాలు, బాధలు అనుభవించారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడిన కోదండరామ్ లాంటి మహనీయులు చట్టసభల్లో ఉంటే మరింత ప్రజలకు భలం చేకూరు తుందని భావించి పదవిని కట్టబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి : ఆర్ఐ



బహుమతులు అందజేస్తున్న ఆర్ఐ, ప్రిన్సిపాల్

**పెద్దేముల్, జనవరి 25, ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మండల ఆర్ఐ రాజురెడ్డి ఆకాంక్షించారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పెద్దేముల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజురెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. విద్యార్థులు చదువులలోనే కాకుండా అన్ని రంగాలలో రాణించేందుకు కృషిచేయాలని అన్నారు. సమాజసేవలో పాల్గొనేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ నర్సిములు, అధ్యాపకులు అన్వర్,రమేష్, క్రిష్ణయ్య, జమీల్, మాధవరెడ్డి, శ్రీనివాస్, నర్సిములు, ప్రభాకర్‌రెడ్డి, స్రవంతి, స్వప్న, యాదమ్మ తదితరులు సమక్షంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవలో ప్రతిఒక్కరు ముందుకు రావాలి

**ఏ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు లొంక నర్సిములు**



మిత్రులతో కలిసి డిజే సౌండ్ సిస్టమ్‌ను అందజేస్తున్న లొంక నర్సిములు

**పెద్దేముల్, జనవరి 25, ప్రభాతవార్త:** సమాజంలో సేవ చేయడానికి ప్రతిఒక్కరు ముందుకు రావాలని తాండూరు ఏ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు, హన్మాపూర్ మాజీ సర్పంచ్ లొంక నర్సిములు పిలుపుని చ్చారు. గురువారం పెద్దేముల్ మండలంలోని ఇందూరు జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలకు తన పదవ తరగతి మిత్రులతో కలిసి రూ.30 వేల డిజే సిస్టమ్‌ను లొంక నర్సిములు అందజేశారు. ఈ సందర్భంగా లొంక నర్సి ములు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే తన చుట్టు పక్కల ప్రభుత్వ పాఠశాలలకు తనవంతుగా తన మిత్రులతో కలిసి ప్రతి యేటా 26వ జనవరి, 15వ ఆగస్టు దినోత్సవం సందర్భంగా విద్యార్థుల ఆటపాటల అభివృద్ధి నిమిత్తం సేవా కార్యక్రమాలు చేస్తు ఉంటామని అన్నారు. అందులో భాగంగానే ఇందూరు పాఠశాలకు డిజే సిస్టమ్‌ను అందజేసామని అన్నారు. లొంక రాములు, బలు, దేవ్‌సింగ్, విజయ్‌కాం త్, నరేష్ గౌడ్, నవీన్, సంజు, ప్రదానోపాధ్యాయులు నర్సింగ్‌రావు, ఉపాధ్యాయులు అంజయ్య, ఆనంద్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, అనంత్‌నర్సిం హ, శకుంతల, విజయానంద్, వెంకటేశం విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి పాఠశాలలు ముస్తాబు

**బోంరాస్‌పేట్, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా బోంరాస్‌పేట్, దుద్యాల మండలాల లోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు. ప్రైవేటు పాఠశాలలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అందంగా ముస్తాబు చేస్తున్నారు. రిపబ్లిక్ డేను పురస్కరిం చుకొని స్వాతంత్ర సమరయోదుల జీవిత చరిత్రను విద్యార్థులకు అవగాహన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీవి రాష్ట్ర నాయకులు రవిందర్‌గౌడ్, గౌరారం గోపాల్, చంద్రశేఖర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిడితండాలో దొంగల స్వైరవిహారం

**పంచాయతీలో బీరువా ధ్వంసం**

**క్లోస్ టీం, ఫింగర్ ప్రింట్స్‌తో పరిశోధన**



సిడీ తండా గ్రామపంచాయతీలో బీరువాను పరిశీలిస్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్

**నందిగామ, జనవరి 25, ప్రభాతవార్త** సంచలనాలకు మారుపేరుగా నిలిచిన చాకలి ధని గుట్ట తండాలో బుధవారం తెల్లవారుజామున దోపిడీ దొంగలు స్వైర విహారం చేశారు.గ్రామపంచాయతీ తాళాలు విరగొట్టి లోపలికి ప్రవేశించిన దృశ్యాలు సిసి కెమెరాల ద్వారా అగుపిస్తున్నాయి. కార్యాలయం లోపల బీరువా ధ్వంసం చేసి స్టోర్ రూమ్‌లో ఉన్న వాలీబాల్ కిట్స్ ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనపై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసచారి ఫిర్యాదు మేరకు నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. అనంతరం సైబరాబాద్ పోలీసులు క్లౌస్ టీం, ఫింగర్ ప్రింట్‌తో పరిశోధనలు జరిపారు. ఈ సంఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఇది ఇలా ఉండగా చాకలి గుట్ట తండా పారిశ్రామిక ప్రాంతంలో బిహారీల రాజ్యమైందని ఈ సంఘటనకు పాల్పడింది వారే అయి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించిన సెబీ చైర్‌పర్సన్

తమ రజతోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆసియాలో మొట్ట మొదటి లిస్టెడ్ డిపాజిటరీ అయిన సెంట్రల్ డిపాజిట్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ క్యా పిటల్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో ఇంక్లూజివిటీ మరియు యాక్సెసిబిలిటీకి తన నిబద్ధలను వెల్లడించ దానికి రెండు ప్రత్యేకమైన బహుభాషా కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల జరి గిన రజతోత్సవ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలను సెబీ చైర్‌పర్సన్ శ్రీమ తి మాధబి పూరి బుచ్ ప్రారంభించారు.